


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com



గప్..చుప్

ముగిసిన ప్రచారం.. మూగబోయిన మైకులు!

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హోరాహోరీగా సాగిన ప్రచారం
- ఆయా పార్టీల అభ్యర్థులకు మద్దతుగా అగ్రనేతల బహిరంగ సభలు
- 30తేదీ సాయంత్రం 5గంటల వరకు మద్యం షాపులు క్లోజ్
- రేపు ఉదయం 7గంటల నుంచి పోలింగ్ ప్రారంభం

నవతెలంగాణ- కరీంనగర్ డెస్క్ :

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసింది. నామినేషన్ల ప్రారంభం నుంచి మంగళవారం సాయంత్రం 5గంటల వరకు ప్రచార గడువు ముగిసే వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆయా పార్టీల ప్రచారం హోరాహోరీగా సాగింది. ప్రచారాన్ని క్లోజ్ చేయడంతో మైకులు మూగబోయాయి. ప్రచార రథాలు మూలనపడ్డాయి. చివరి నిమిషం వరకు అధికార, ప్రతిపక్షపార్టీల అభ్యర్థులు గెలుపుకోసం శతవిధాలా ప్రయత్నాలు చేశారు. ఒకరిని మించి మరొకరు ఎత్తుగడలతో ఓటరును ప్రసన్నం చేసుకునేందుకు ఆరటపడ్డారు. ఎన్నికల నిబంధనల ప్రకారం సాయంత్రం 5గంటల తర్వాత వేరే ప్రాంత ప్రజలు నియోజకవర్గాల్లో ఉండకూడదనే నిబంధనతో అటూ పార్టీ అగ్రనేతలు సైతం నియోజకవర్గాల్లో పర్యటనలు ముగించుకొని సొంత నియోజకవర్గాలకు చేరుకున్నారు. నిన్నటి వరకు ప్రజా బాహుళ్యంలో ప్రచారం కొనసాగించిన నేతలు పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టిపెట్టారు. మరోవైపు లిస్టు తెప్పించుకునే తాయిలాలు ముట్టజెప్పేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

వివరాలు 2లో...


పట్టణంలో మద్యం నిలువచేసేందుకు ఓ ఇంటి ముందు ఆగిన యువకులు

మద్యం ఏరులు

- ద్విచక్ర వాహనాలపై తరలింపు
- నామాత్రంగానే తనిఖీలు

నవతెలంగాణ - రాయికల్ :

ఏ ఎన్నిక జరిగినా పట్టణాలు, గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. మద్యాన్ని ఎరగా చూపుతూ ఆయా పార్టీలు ఓటర్లను ఆకర్షించే పనిలో నిమగ్నమౌతున్నారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల ప్రచార సమయం ముగియడంతో ఆయా పార్టీల నాయకులు మద్యం కాటాన్‌లను వైన్స్‌ల నుంచి గ్రామాలకు పెద్ద మొత్తంలో తరలించి డంపు చేస్తున్నారు. మంగళవారం రాత్రి మొదలు ఓటు వేసే సమయం వరకు ఓటర్లను మద్యం మత్తులో ముంచేందుకు ఆయా పార్టీల నాయకులు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పెద్ద మొత్తంలో మద్యాన్ని డంపు చేసుకున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎన్నికల నియమావళిని అనుసరించి విస్తృత తనిఖీలు చేపట్టవలసిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మిగతా 2లో...

ష్‌.. గప్‌ చుప్‌

(మొదటి పేజీ తరువాయి)

అగ్రనేతల ప్రచారం..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న నియోజకవర్గాల్లో ఆయా పార్టీల అగ్రనేతలు విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్‌ పార్టీ నుంచి రాహుల్‌గాంధీ బస్సుయాత్ర చేపట్టారు. అలాగే వేములవాడలో నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధర్మపురి, మానకొండూర్‌, హుజూరాబాద్‌, సిరిసిల్ల సభల్లో పాల్గొన్నారు. ప్రియాంకగాంధీతో పాటు చతీష్‌గడ్‌ సీఎం ప్రచారం చేశారు. బీజేపీ నుంచి ప్రధాని మోడీ, యూపీ సీఎం యోగి, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌ నోటిఫికేషన్‌ రాక ముందు నుంచి ఆయా నియోజకవర్గాల్లో ప్రజా ఆశ్వీరాద సభలు నిర్వహించారు. ప్రత్యేకంగా మంత్రి కేటీఆర్‌ రోడ్‌ షోలు చేపట్టారు.

ప్రభుత్వ పథకాలు, ఆరు గ్యారంటీలు,
అవినీతి, కుటుంబాల పాలనపై ప్రచారం..

ఎన్నికల నోఫికేషన్‌ రాకముందే బీఆర్‌ఎస్‌ అభ్యర్థులను సీఎం కేసీఆర్‌ ప్రకటించారు. దీంతో బీఆర్‌ఎస్‌ అభ్యర్థులు తాము చేసిన అభివృద్ధిని, సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రధానంగా కాంగ్రెస్‌ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంట్‌, గత కాంగ్రెస్‌ పాలనే ప్రచార అస్త్రంగా చేసుకుని ప్రచారం నిర్వహించింది. తుక్‌గూడలో కాంగ్రెస్‌ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. కర్ణటక మారిగానే తెలంగాణలో కూడా గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని బాండ్‌ పేపర్‌ కూడా రాసిచ్చారు.

ఇక బీజేపీ చూస్తే ముందు నుంచే వెనకబడింది. కేవలం బీఆర్‌ఎస్‌ వైఫల్యాలపై మాత్రమే విమర్శలు చేస్తూ వచ్చింది. కానీ తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చెప్పడంలో విఫలమైంది. బీసీ ముఖ్యమంత్రి అనే ఏకైక నినాదంతో వెళ్లినా ప్రజలనుంచి స్పందన రాలేదు.

మద్యం షాపులు క్లోజ్‌

ఎన్నికల కోడ్‌ అమల్లోకి రావడంతో మద్యం దుకాణాలు మూతపడ్డాయి. వైన్స్‌ షాపులు, బార్లు ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5గంటల వరకు బంద్‌ చేయనున్నారు. అయితే ఇప్పటికే రాష్ట్రంలోని దాదాపు అన్ని వైన్స్‌ షాపుల్లో మద్యం స్టాక్‌ అయిపోవడంతో మధ్యాహ్నం వరకే షాపులు బంద్‌ చేసుకున్నారు.

ఈ నెల 30న పోలింగ్‌..

ఉమ్మడి కరీంనగర్‌ జిల్లాలోని కరీంనగర్‌, హుజూరాబాద్‌, చొప్పదండి మానకొండూర్‌, సిరిసిల్ల, వేములవాడ, జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7గంటల నుంచి పోలింగ్‌ సాయంత్రం 5గంటల వరకు కొనసాగనుంది. ఆ సమయంలోపు పోలింగ్‌ కేంద్రాల్లో చేరిన ప్రతి ఒక్కరికి ఈసీ ఓటు వేసే అవకాశం కల్పించనుంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం మంథనిలో సాయంత్రం 4గంటల వరకే పోలింగ్‌ నిర్వహించనున్నారు.

ఆంక్షలివే.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

- ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్‌ కేంద్రాల పరిధిలో 144సెక్షన్‌ అమల్లో ఉంటుంది.
- అయిదుగురు మించి ఎక్కడైనా గుమిగూడితే చర్యలు తీసుకుంటారు.
- స్థానికులు కాని వాళ్లు ఆ నియోజకవర్గాన్ని విడిచి వెళ్లాలి.
- ఎన్నికలు ముగిసే వరకు వైన్‌ షాపులు, బార్లు మూసి ఉంచుతారు. లిక్కర్‌ అమ్మకాలు నిషేధం.
- మూడు రోజుల పాటు మద్యం అమ్మకాలపై ఆంక్షలు ఉంటాయి.
- ఎన్నికల ఊరేగింపులు, ర్యాలీలు, సినిమాలు, టీవీల ద్వారా ప్రచారం నిర్వహించడం నిషేధం.
- మొబైల్స్‌ ద్వారా ఎన్నికల సందేశాలను పంపించడం, ఎగ్జిట్‌ పోల్‌ సర్వేలు వెల్లడించడం నిషేధం.
- ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే రెండేళ్ల జైలు శిక్ష లేదా భారీ జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉంటుంది.

మద్యం ఏరులు..

(మొదటి పేజీ తరువాయి)

ద్విచక్ర వాహనాలతోనే తరలింపు

మండలంలోని వడ్డే లింగాపూర్‌, అల్లీపూర్‌తో పాటు పట్టణంలో రెండు అనుమతి గల వైన్స్‌ దుకాణాలు ఉన్నాయి. మంగళవారం ఉదయం నుండే ఆయా పార్టీల నాయకులు ద్విచక్ర వాహనాలపై మద్యం కాటన్లను తరలించే పనిలో పడ్డారు. రాయికల్‌ పట్టణంతోపాటు మండలంలోని సమీప గ్రామాల్లోని నాయకుల అనుచరులు రహస్య స్థావరాల్లో పెద్ద మొత్తంలో మద్యం నిల్వలు చేసినట్లుగా సమాచారం.

తూతూ మంత్రంగానే తనిఖీలు

మండలం మొత్తంగా కేవలం ఒడ్డెలింగాపూర్‌ శివారులో ఒకే ఒక జిల్లా సరిహద్దు చెక్‌ పోస్టును అధికారులు ఏర్పాటు చేశారు. మిగితా ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు నిఘా ఉంచి అన్ని గ్రామాల్లో విస్తృత సోదాలు నిర్వహించాల్సి ఉండగా చెక్‌ పోస్ట్‌ వెనుక వైపు గల దారి నుండే మద్యం తరలిస్తున్నా, ఆయా పార్టీల నాయకులు గ్రామాల్లో పంపిణీ చేస్తున్నా.. మద్యం గానీ, డబ్బు గానీ.. ఇప్పటి వరకు ప్రత్యేక బృందాలకు పట్టుబడిన దాఖలు లేవనే విమర్శలు ఉన్నాయి.

ప్రధాన పార్టీలు ఇప్పటికే ప్రచారాల్లో పాల్గొన్న వారికి రూ.150 నుంచి రూ. 300వరకు అప్పజెప్పినట్లుగా సమాచారం. ప్రచార ఘట్టం ముగియడంతో ఏ పార్టీ ఎన్ని డబ్బులు, మద్యం పంచుతుందో తెలుసుకుని అంతకుమించి పంచేందుకు ఇతరులు పోటీ పడుతున్నారు. ఏయే ప్రాంతాల్లో పట్టు లేదో తెలుసుకొని ఇప్పటి నుంచే తాయిలాల పంపిణీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై సంబంధిత అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలి.



వడ్డేలింగాపూర్‌ శివారులో తరలిస్తున్న మద్యం

ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ పమేలా సత్పతి

నవతెలంగాణ-కరీంనగర్‌



ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ పమేలా సత్పతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటును వినియోగించుకోకపోయినట్లయితే దానికి ఎటువంటి విలువ ఉండన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మీ ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు.

28నుంచి 30 వరకు ప్రజలకు వచ్చే ఎస్‌ఎంఎస్‌ సంక్షిప్త సందేశాలపై 9030172072 ఫోన్‌ నెంబరుకు ఫిర్యాదు చేయాలని, అలాంటి ఫిర్యాదులపై ఐపీసీ, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రచారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 48 గంటల సైలెంట్‌ పీరియడ్‌ను పాటించాల్సి ఉంటుందని, అదే విధంగా డ్రై డేకు నిర్వహించిన జిల్లాలో ఉన్నటు వంటి అన్ని మద్యం షాపులను మూసివేయడం జరుగుతుందని అన్నారు. మెడల్‌ కోడ్‌ ఆఫ్‌ కండక్ట్‌ ను మరింత పకడ్బందీగా చేయడంలో భాగంగా జిల్లాలోని ఎఫ్‌ఎస్‌టీ, ఎస్‌ ఎస్‌టీ బృందాలను బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాలోని 1338 పోలింగ్‌ కేంద్రాలు ఉండగా అందులో 289 క్రిటికల్‌ పోలింగ్‌ కేంద్రాలను గుర్తించడం జరిగిందని,తొమ్మిది వందల పోలింగ్‌ కేంద్రాలలో వెబ్‌ కాస్టింగ్‌ను, క్రిటికల్‌ పోలింగ్‌ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాకు వచ్చిన ఏపిక్‌ కార్డులన్నింటిని ఇప్పటికే అందజేయడం జరిగిందన్నారు. 96శాతం ఓటర్‌ స్లిప్పులను బీఎల్‌వోల ద్వారా ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మోడల్‌కోడ్‌ఆఫ్‌ కండక్ట్‌ను మంగళవారం సాయంత్రం నుంచి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి టెలివిజన్‌ ద్వారా గాని, సంక్షిప్త సందేశాలు, వాయిస్‌ రికార్డెడ్‌ ఫోన్‌కాల్స్‌, వాహనాలు, లౌడ్‌ స్పీకర్‌ క్యాంపెన్‌లు జరుపుకోవడానికి అనుమతులు ఇవ్వడం జరగదని తెలిపారు.

మద్యం అమ్మకాలు, రవాణా జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించడం జరుగుతుందని. ఎక్సైజ్‌, పోలీస్‌ శాఖల ద్వారా పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ఓటుహక్కు లేని రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎవరు ఉండకూడదని, మీడియా ద్వారా ఎటువంటి ఓపినీయన్‌ పోల్స్‌ నిర్వహించడం, ప్రచారం చేయడం వంటివాటిని చేయకూడదని తెలిపారు. పోలింగ్‌ కేంద్రానికి వంద మీటర్ల లోపల పోలింగ్‌ సంబంధించిన పనులు మాత్రమే జరగాలని, ఎటువంటి రాజకీయ ప్రచారానికి సంబంధించి ఎటువంటి కార్యక్రమాలను కూడా నిర్వహించరాదని తెలిపారు. ప్రతి పోలింగ్‌ కేంద్రంలో ఓటుకు సంబంధించిన వివరాలను తెలుసుకోడానికి ఓటర్‌ ఫెసిలిటేషన్‌ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఓటరు ఇన్‌ ఇన్‌పర్‌మేషన్‌ స్లిప్‌ ఓటరుకు అవగాహన కల్పించడానికి మాత్రమే పనిచేస్తుందని, ఏపిక్‌ కార్డు కాకుండా 12రకాల ఒరిజినల్‌ ఫోటో గుర్తింపు కార్డులలో ఎదైనా ఒకటి పోలింగ్‌ కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియావళి ఉంఘనలపై వచ్చే ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో అంకిత భావంతో స్వీప్‌ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా 25వేల కొత్త ఓటర్లను నమోదు చేయడం జరిగిందని, కళాశాలలో నిర్వహించిన స్వీప్‌ కార్యక్రమాల ద్వారా 5507 మొదటిసారి ఓటుహక్కను కల్పించడం జరిగిందని తెలిపారు. 21 సంవత్సరాలు నుంచి 28 సంవత్సరాలు గల 11200 మంది యువ ఓటర్లను గుర్తించి వారందికీ ఏపిక్‌ కార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో హోంఓటింగ్‌ 12డి ఫారాలను సమర్పించిన 1195 మంది దివ్యాంగులు, వయోవృద్ధుల ఇళ్లవద్దకే వెళ్లి హోం ఓటింగ్‌ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోస్టల్‌ బ్యాలెట్‌ బుధవారం వరకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో పోస్టల్‌ బ్యాలెట్‌ ద్వారా జిల్లాలో 5700 మంది పోస్టల్‌ బ్యాలెట్‌ను వినియోగించుకోగా, అందులో 5400 మంది మన జిల్లాలకు చెందిన వారని, ఇక్కడ పనిచేస్తూ, మరో జిల్లాలో ఓటుహక్కు కలిగి ఉన్న 1200 మందికి పోస్టల్‌ బ్యాలెట్‌ అవకాశాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. ఫామ్‌ 12 సమర్పించకపోవడం, ఎలక్షన్‌ డ్యూటీ ఆర్డర్‌ జతచేయకపోవడం, బయటి జిల్లా ఆర్వోల నుంచి ఫారం బీ ఇక్కడకు చేరుకోకపోవడం వంటి కారణాల ద్వారా పోస్టల్‌ బ్యాలెట్‌లో కొంత ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొవాల్సి వచ్చిందని కలెక్టర్‌ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
సిరిసిల్ల -కరీంనగర్
బుధవారం | 29 నవంబర్ 2023 | www.navatelangana.com

భారత్ బచావో నాయకులపై కేసులు ఎత్తివేయాలి

దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

భారత్ బచావో నాయకులు డాక్టర్ ఎంఎఫ్ గోపినాథ్, తెలంగాణ ఉద్యమకర్త గేద ఇన్నారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్‌డి స్కాలర్ జెంజర్ల రమేష్‌తో పాటు ఇతరులపై ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పెట్టిన అక్రమ కుట్ర యూఎపిఏ కేసులు ఎత్తివేయాలని దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం సుదర్శన్ ఆర్ఎస్ఎస్, బీజేపీ 100సంవత్సరాల హిడెన్ ఎజెండా హిందుత్వ వాదం కాసే విధానం మనుధర్మాన్ని అమలు చేసే కుట్రలో భాగమే అన్నారు. బిజెపి పెట్టుబడి దారు లకు అంబానీ, అదాని లాంటి వారికి దేశ సంపదను తాకట్టు పెడుతున్నదన్నారు. కులం, మతం గజ్జితో దళిత, బహుజన, మైనార్టీలపై అమానుష్య దాడులు, అత్యాచారాలు చేస్తున్న తీరును అడ్డుకోవడం కోసం భారత్ బచావో కార్యక్రమం దేశవ్యాప్తంగా కొనసాగు తుందన్నారు. ఈ మధ్యనే భారత్ బచావో నాయకులైన డాక్టర్ ఎంఎఫ్ గోపినాథ్,



తెలంగాణ ఉద్యమకర్త గేద ఇన్నారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటి పిహెచ్‌డి స్కాలర్ జెంజర్ల రమేష్, భారత్ బచావో నాయకులపై ఈ నెల 19న ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో అక్రమ కుట్ర కేసు పెట్టారని తెలిపారు. ఈ కేసు కేటీఆర్ కనుసన్నల్లో ప్రధాన అనుచరుడైన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య స్వగ్రామములోని పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టించారని ఆరోపించారు. ఆ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్‌లోకి పలువురి చేరిక

నవతెలంగాణ - చొప్పదండి

ఎమ్మార్పీఎస్ చొప్పదండి మండల ప్రెసిడెంట్ లింగంపల్లి శ్రీనివాస్ మంగళవారం చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు సుంకె రవిశంకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. వర్గీకరణ బిల్లు కోసం కాకుండా బీజేపీ గెలుపు కోసం మమ్మల్ని తిప్పుకుంటున్నారని తెలిపారు. రవిశంకర్ గెలుపు కోసం బీఆర్ఎస్‌లో చేరినట్లుగా తెలిపారు. శ్రీనివాస్‌తో పాటు కొంకటి సందీప్, కొత్తూరి సాగర్, ప్రశాంత్, రమేష్, వంశీ, విజయ్, సతీష్, సంతోష్, గణేష్, శివ, దయాకర్, సాయి, శివ, కళ్యాణ్, వివేక్ సాగర్, సాయి, చిరంజీవి బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని కొలిమి కుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తోట ప్రభాకర్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరగా సుంకె రవిశంకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు హమాలీ



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సుంకె రవిశంకర్

సంఘం నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ తిరుపతి, మాజీ సర్పంచ్ నెరుమట్ల మల్లేశం, మహేందర్, తిరుపతి, రాజు గౌడ్, రమేష్, లక్ష్మణ్, తిరుపతి, నరసయ్య, శ్రీను, కనుకయ్య, మల్లయ్య, పరశురాములు, రాములు, రాజయ్య, మహేష్ పాల్గొన్నారు.

రవిశంకర్‌కు మద్దతుగా మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రచారం

పట్టణంలోని ఏడవ వార్డులో చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ గెలింపించాలని ఆయనకు చొప్పదండి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి ఈవీఎంతో గడపగడపకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నవంబర్ 30న కారు గుర్తుపై ఓటేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సిద్ధంగా ఉన్న ఎన్నికల సామాగ్రి

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సామాగ్రి పంపిణీకి సిద్ధంగా ఉంది. కరీంనగర్ రూరల్ ప్రాంతంలోని 17గ్రామాల్లో అన్ని బూతులలో వికలాంగులు ఉపయోగించుకోవడానికి వీల్ చైర్‌లను పంపిణీ చేయడానికి ఎన్నికల అధికారులు సిద్ధంగా ఉన్నారు. దీనికి గాను గ్రామాలలో పోలింగ్ బూతులలో ఉన్న వికలాంగుల అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ - ఎండపల్లి

వెల్గటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం నుంచి మంగళవారం అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని 14 కేంద్ర కంపెనీలకు చెందిన బీఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. వారికి వివిధ రాజకీయ పార్టీల నేతలు స్వాగతం పలికారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకూ పోలీసుల నియమ నిబంధనలు, సూచనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణమూర్తి వెల్గటూరు ఎస్ఐ కొక్కుల శ్వేత, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల బైక్ ర్యాలీ

నవతెలంగాణ - రామడుగు

మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మంగళవారం బైక్ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వంచ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటిసీలు మ్యాన మురళీధర్, దొబ్బల మధు, మాజీ ఏఎంసీ చైర్మెన్ ఎలుకపెల్లి లచ్చయ్య, నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

మాదిగల ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదు



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు

నవతెలంగాణ -వెల్గటూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మాదిగ ఉపకులాలు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదుగలేక అణిచివేశారని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు. వెల్గటూర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులను అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో దళితబంధు పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. సంవత్సరాల తరబడి మాదిగల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదని తెలిపారు, ధర్మపురి నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క దళిత కుటుంబం బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు,. దళిత నాయకులు కుశనపెల్లి రవి, రామగిరి మల్లేష్, సుంచు మల్లేష్, తడగొండ సాగర్, బొల్లి నందయ్య, పేరుక బానేష్, తడగొండ రమేష్ పెనుగందుల రవి, ఆరెపల్లి సన్నయ్య, గాజుల లచ్చయ్య పాల్గొన్నారు.

మండలంలో 144 సెక్షన్ అమలు

ఎస్ఐ జన్ను ఆరోగ్యం

నవతెలంగాణ-సైదాపూర్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నవంబర్ 30న పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు మంగళవారం సాయంత్రం 5 గంటలనుంచి డిసెంబర్ 1వ తేదీ ఉదయం 7 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. మండల కేంద్రంలో గ్రామాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపు లుగా తిరిగితే చర్యలు ఉంటాయని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.



మాట్లాడుతున్న ఏఎస్ఐ జన్ను ఆరోగ్యం

మహాత్మాజ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల్లో ఎంపిక



పథకాలు అందుకుంటున్న విద్యార్థులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే బిసి డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపికైనట్లు మంగళవారం ప్రిన్సిపాల్ కె.వీరప్రభాకర్ తెలిపారు. ఇటీవల మెదక్ జిల్లాలోని తుర్కపల్లి గ్రామంలో జరిగిన ఎంజేపీ సొసైటీ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో కళాశాలకు చెందిన రాజేష్ 3కిలోమీటర్లు, 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానం సాధించి గోల్డ్ మెడల్స్ సాధించినట్టు తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్ రాష్ట్రస్థాయిలో నాగేశ్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రస్థాయిలో వివిధ క్రీడల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన పిడి రాజును కళాశాల ప్రిన్సిపాల్ కె. వీరప్రభాకర్, అధ్యాపకులు అభినందించారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



మండలంలోని దుమాల గ్రామానికి చెందిన శ్రీరాములు వజ్రవ్వ(56) మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ రమకాంత్ తెలిపారు. మృతురాలి కూతురు సిరిపురం పద్మ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఇచ్చి ఫిర్యాదు మేరకు శ్రీరాములు వజ్రవ్వ కొంత కాలం నుంచి పక్షవాతంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నా నయం కాకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. సోమవారం మధ్యాహ్నం తన తల్లి గ్రామ శివారులో గల తమ వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి ఎదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి తమకు చెప్పడంతో వెంటనే ఎల్లారెడ్డిపేటలోని ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు. మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్ఐ తెలిపారు.

కేంద్రీయ విద్యాలయంలో సైన్స్ ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్

నవతెలంగాణ - తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా అలుగునూర్ ఎనిమిదవ డివిజన్ లోని కేంద్రీయ విద్యాలయంలో సైన్స్ ఎగ్జిబిషన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ఆయా ప్రాజెక్టులను ప్రిన్సిపాల్ పరిశీలించి వాటి పని తీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎగ్జిబిషన్‌ను నేషనల్ కౌన్సిల్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 6నుంచి 9వ తరగతి వరకు 92 విద్యార్థులు 36ప్రాజెక్టులు, మాడల్స్, డెమోన్ స్టేషన్ ఫ్లాష్ కార్డు, రియల్ ప్రాజెక్టు ఐడియాస్‌తోపాటు వివిధ రకాల ఆవిష్కరణలు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఎగ్జిబిషన్ కో ఆర్డినేటర్ రాఘవేంద్ర గుప్త, ఆర్ఎస్‌బీవీపీ బాల వైజ్ఞానిక కమిటీ సభ్యులు దివ్య భారతి, సరిత, మమత , శ్రావణ్ కుమార్, అనురాగ్ బాజ్పే ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జగిత్యాల
బుధవారం | 29 నవంబర్ 2023 | www.navatelangana.com

'అడ్లూరి' ఒంటెద్దు పోకడ.!

- పార్టీలో నాయకులను సమన్వయం చేయడంలో విఫలం
- గెలుపుపై శ్రేణుల్లో సన్నగిల్లుతున్న ఆశాలు

నవతెలంగాణ- వెల్గటూర్

రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పరిస్థితి ఒక్కలా ఉంటే ధర్మపురి నియోజకవర్గంలో మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఇక్కడ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నిర్ణయాలతో నాయకులు, శ్రేణులు ఆందోళనలో పడ్డారు. మొదట సానుభూతి కలిసొచ్చినా తరువాత అభ్యర్థి వ్యవహార శైలితో శ్రేణులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ధర్మపురి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరుపున చాలా మంది టికెట్ ఆశించినా 2018 ఎన్నికల్లో స్వల్ప తేడా ఓట్లతో ఓటమి చెందిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సారి సానుభూతి కలిసి వస్తుందనే ఆశతో అధిష్టానం టికెట్ ఇచ్చింది. అయితే మొదట్లో గట్టి పోటి ఉంటుందని అంతా భావించారు. కానీ రోజు రోజుకు



కాంగ్రెస్ అభ్యర్థి తీరుతో ప్రజల్లో సాను భూతి కనిపించడం లేదనే భావన వ్యక్త మౌతోంది. నియోజకవర్గంలోని యువకులకు, ప్రజలకు అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు రాజకీయం అంటే ఉద్యోగమా? వ్యాపారమా అని ప్రశ్ని స్తున్నారు. ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ఆయన సతీమణి కాంత కుమారి ప్రచార కార్యక్రమంలో మాట్లాడే తీరు ఓట్లు అడిగే విధానాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసు_న్నారు. ఎమ్మెల్యేగా గెలిపించకపోతే 'సచ్చి పోతాను. సంపుకుంటారో.. సదుకుంటారో అని గ్రామ గ్రామనా ఓట్లు అడిగారు. ఏ అభ్యర్థి అయిన తాను గెలిస్తే నియోజకవర్గంలో చేయబోయే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తాడు. కానీ ఇలా ఓట్లు అడగటం కేవలం పదవి మీద ఆశ తప్ప వేరే ఆశయం లేదని ప్రజల్లో చర్చ జరుగుతోంది.

గెలుపు ధీమాతో ఒంటెద్దు పోకడ

రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకతతో కాంగ్రెస్ అనుకూల వాతావరణం ఏర్పడి, సానుభూతి, వ్యతిరేకత కలిసొస్తుందని గెలుపు దీమా, ఒంటెద్దు పోకడతో పాటు లక్ష్మణ్‌కుమార్ కొత్తగా పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం పాత క్యాడర్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కష్టకాలంలో పని చేసిన కార్యకర్తలను పట్టించుకోరని, కార్యకర్తలు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయరనే అపవాదు ఉంది. అలాంటిది ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజా సమస్యలను ఎలా పరిష్కరిస్తారనే అభిప్రాయం నియోజకవర్గ ప్రజల్లో వ్యక్తం అవుతుంది.

గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల పట్టణంలోని మోతే తాళ్లలో గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జిల్లా గ్రంథాయ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొని ఎల్లమ్మతల్లిని దర్శించుకున్నారు. గౌడల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గౌడకులస్తులు, పట్టణ నాయకులు, మేరు సంఘం కుల బాంధవులు పాల్గొన్నారు.

రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మల్యాల

మల్యాల మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేసి రవిశంకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, న్యాయవాది బొల్లి కిషన్ గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల ప్రజా ఆశీర్వాద యాత్ర



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - ఎండపల్లి

ఎండపల్లి మండ కేంద్రంలో మంగళవారం కొప్పుల ఈశ్వర్ ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకులు తమ అవసరం కోసం ఆపద మొక్కులు మొక్కుకుంటూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో భూమి శిస్తూ, నీటి పన్ను, బ్యాంక్‌లో అప్పుల కట్టకపోతే ఇంటి దర్వాజలు పీక్కపోయిన చరిత్ర వారిదన్నారు. కేసీఆర్ సీఎం య్యాక నీటి పన్ను, బ్యాంక్ రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకున్నారని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో 144 సెక్షన్ అమలు

జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

రేపు పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతమైన జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలు చేసినట్టు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. 28 సాయంత్రం 5 గంటల తరువాత నుంచి డిసెంబర్ 1వ తేదీ ఉదయం 7 గంటల వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. శాంతియుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్, స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్ఠంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి ఈ దిగువ తెలిపిన నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దని, ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయం

బీఆర్ఎస్ కోరుట్ల అభ్యర్థి సంజయ్

నవతెలంగాణ-కోరుట్ల

యువతకు ఉపాధి కల్పించడమే తన ధ్యేయం అని బీఆర్ఎస్ కోరుట్ల అభ్యర్థి సంజయ్ అన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ తొమ్మిండ్ల పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 100 పడకల ఆస్పత్రితో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మిగిలిన పనులు పూర్తి చేస్తామని, గల్ఫ్‌లో ఉన్న కోరుట్ల వారికి ఇక్కడే ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొందరు కులమతాల పేరుతో మోసగించే వారు గెలిపించ



మాట్లాడుతున్న డాక్టర్ సంజయ్‌కుమార్

వద్దన్నారు. ఇప్పటికే కోరుట్లలో ఐటీ హబ్ పెట్టి యువతకు ఉద్యోగాలిప్పించానని, ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత యువతకు ఉపాధి కల్పిస్తానని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, సాయిని రవీందర్‌రెడ్డి, కాశిరెడ్డి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీలకు ఆత్మబంధువు కేసీఆర్

- టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్
- బీసీల ఆత్మగౌరవం కవితా సంపుటి ఆవిష్కరణ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఆత్మబంధువులా నిలిచారని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ అన్నారు. తెలంగాణలో బీసీల ఆత్మ గౌరవంపై టీబీసీ విద్యార్థి జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దోనూరి భూమాచారి రాసిన కవితా సంపుటిని జిల్లా సంఘ కార్యాలయంలో హరి అశోక్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ విజయ్, ఉపాధ్యక్షుడు ఎస్.భాస్కర్, విద్యార్థి జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దోనూరి భూమాచారి, యువజన జేఏసీ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు వి.ప్రకాష్, బీసీ మహిళా జేఏసీ అధ్యక్షురాలు శ్రీమంజరి, కార్యదర్శి పి.విజయ, నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల :టీబీసీ జేఏసీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ 10 మంది పేదలకు స్వెటర్లు, బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్, జిల్లా అధ్యక్షకార్యదర్శులు లక్ష్మణ్, శివ ప్రసాద్, మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు దోనూరి భూమా చారి, జిల్లా అధ్యక్షుడు ఆర్.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి మరుసటి రోజు సెలవు మంజూరు చేయాలి

నవతెలంగాణ-జగిత్యాల



సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్

జిల్లాలో సాధారణ అసెంబ్లీ ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బందికి ఎన్నికల ప్రక్రియ మరుసటి రోజు ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. 29,30 తేదీల్లో ఎన్నికల విధులలో ఉండి, ఓటింగ్ రోజు ప్రక్రియ తర్వాత సిబ్బంది దూర ప్రాంతాల నుంచి వచ్చి, మళ్లీ ఇంటికి చేరే సరికి అర్ధరాత్రి ఒంటి గంట లేదా రెండు గంటలు అయ్యే అవకాశం ఉందన్నారు. మరుసటి రోజు ఉదయం పాఠశాలకు హాజరయ్యేందుకు ఇబ్బందిగా ఉంటుందని, డిసెంబర్1న ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయాలని కోరారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-రాయికల్



ఓటు హక్కును వినియోగించుకున్న విద్యార్థులతో కరస్పాండెంట్

పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఐదు నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థుల ద్వారా వారి తల్లి దండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, హరీష్, శ్రీకాంత్, గంగారెడ్డి, లలిత, సంజన,రస్మిత, పాల్గొన్నారు.

మల్యాలలో మేడిపల్లి సత్యం ప్రచారం



ప్రచార కార్యక్రమంలో మేడిపెల్లి సత్యం

నవతెలంగాణ-మల్యాల

మల్యాల మండల కేంద్రంలోని అంగడిబజార్‌లో చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం ప్రచారం మంగళవారం నిర్వహించారు. ప్రజలంతా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనందరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, ఎంపీటీసీ సభ్యులు అగంతపు రవలి వంశీధర్, మాజీ జెడ్పీటీసీ శోభారాణి, ఆది రెడ్డి, సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, బత్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీకి పలువురు రాజీనామా

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల బీజేపీ కౌన్సిలర్ దాసరి సునీత, బీజేపీ పట్టణ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్ బీజేపీ నాయకులు మురళి ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీలో ఎంపీ అర్వింద్ తమకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, అహంకారంగా మాట్లాడుతున్నారని అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు.



నవతెలంగాణ
5
పెద్దపల్లి
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

కేసీఆర్, మోడీ ఇద్దరు ప్రజలను మోసం చేస్తున్నారు

▸ మంథని విజయభేరి సభలో విజయశాంతి

నవతెలంగాణ-మంథని

రాష్ట్రంలో కేసీఆర్ కేంద్రంలో మోడీ ఇద్దరు కలిసి ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ కమిటీ చీఫ్ కోఆర్డినేటర్ విజయశాంతి అగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయభేరి బహిరంగ సభలో విజయశాంతి పాల్గొని మాట్లాడారు.కేసీఆర్ ప్రభుత్వం గత 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని అయ్యా కేసీఆర్ బాంఛన్ దొర ఈ 10 ఏళ్లలో తమరి పరిపాలనలో దోపిడీ, హత్యలు,హింస, అరెస్టులు, ప్రజల చావులు తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కుర్చీపై కూర్చునే అర్హత లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఆమె తెలిపారు. వామన్ రావు దంపతులను నడిరోడ్డుపై నరికి చంపడం దారుణం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులు విద్యార్థులు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రైతుల పంట పొలాలు నీటి మునిగిపోయాయని అన్నారు. ఈ ప్రభుత్వ హాయంలో మహిళలకు విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏ ఒక్క వర్గ ప్రజలు సంతోషంగా లేరని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నామన్నారు.కేసీఆర్ మోడీ మధ్య రహస్య ఒప్పందం ఉందన్నారు. అందుకే కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కాంలో కేంద్రం అరెస్టు చేయకుండా వెనుకడుగు వేసిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తున్న వారిపై దాడులకు దిగుతూ కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేస్తున్నారన్నారు. మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్ బాబును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.


విజయ భేరి బహిరంగ సభలో మాట్లాడుతున్న విజయశాంతి

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

▸ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

మంథని నియోజకవర్గంలో విద్య వైద్యంతోపాటు అన్ని రంగాల్లో రాబోయే రోజుల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు విజయభేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మంత్ర నియోజక వర్గంలో అనేక విద్యాలయాలు స్థాపించి చదువుకోవడానికి అవకాశం కల్పించామని రాబోయే రోజుల్లో మరింత పెద్దపీట వేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ, వ్యవసాయ డిగ్రీ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, ఏర్పాటు చేస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ముంపుకు గురవుతున్న వారికి పంట నష్టం ఇప్పిస్తామని, కరకట్టలు నిర్మిస్తామన్నారు. ఈ బహిరంగ సభలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుతో పాటు రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

2వ ఇంక్లైన్‌లో సోమారపు ప్రచారం


మాట్లాడుతున్న సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 2వ ఇంక్లైన్‌లో ములుగూరి వీరయ్య ఆధ్వర్యంలో, ఎన్టీపీసీ లేబర్ గేట్ వద్ద కార్మికులను రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ కలిసి వజ్రం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సోమారపు లావణ్య అరుణ్ కుమార్, పిడుగు కృష్ణ, రవి నాయక్, జనగామ రాయలింగు, సురేష్ పటేల్, సునీల్ కుమార్, అరవింద్ యాదవ్, కిషోర్, రాజయ్య, లచ్చన్న, తదితరులున్నారు.

ఎన్నికల విధుల పట్ల అవగాహన

నవతెలంగాణ-రామగిరి


మాట్లాడుతున్న ఏసీపీ తులా శ్రీనివాసరావు

రామగిరి మండలంలోని పన్నూరు గ్రామంలో గల శ్రీ సత్య ఫంక్షన్ హాల్ లో ఈనెల 30న జరగనున్న ఎన్నికలకు బందోబస్తు నిర్వహించడానికి మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి వచ్చిన పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి తమ తమ విధులు ఏ విధంగా నిర్వహించాలి అనేది వివరంగా చెప్పారు. పోలింగ్ బూతులలో, రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ ఇలా అందరి విధుల గురించి వివరిస్తూ, ఎన్నికల విధులలో అలసత్వం ప్రదర్శించకుండా, అప్రమత్తతో ఉండాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పై అధికారులకు తెలపాలని సూచించారు.

పుట్ట మధు బీసీలకు చేసింది ఏమీ లేదు

నవతెలంగాణ-మంథని :



మాట్లాడుతున్న డాక్టర్ పి వినియ్ కుమార్

బీసీ బిడ్డ అని చెప్పుకునే పుట్ట మధు బీసీల కోసం చేసింది ఏమీ లేదని,పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎప్పుడు కూడా బీసీల సమస్యలపై మాట్లాడిన చరిత్ర లేదని కేవలం ఓట్ల కోసమే బీసీ బహుజన వాదాన్ని పుట్ట మధు ఎత్తుకున్నాడని కాంగ్రెస్ పార్టీ జాతీయ ఓబీసీ సెల్ మాజీ వైస్ చైర్మన్,డాక్టర్ పి.వినయ్ కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి కొనగల మహేష్‌లు ఆరోపించారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో బీసీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని కామారెడ్డి సభలో ప్రకటించడం జరిగింద న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామన్నారు. ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి శ్రీధర్ బాబును మంథని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శశి భూషణ్ కాచే, ఎంపీపీ కొండ శంకర్, ఊదరి శంకర్, మూల పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కై అడ్వర్టైజ్మెంట్ బెలూన్ ఏర్పాటు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:



రామగుండం నియోజకవర్గ పరిధిలో స్వీప్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ భవనంలో నవంబర్ 30న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని స్కై అడ్వటైజ్మెంట్ బెలూన్ ఏర్పాటు చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఓటర్ చైతన్య రథం కళాజాత కళాకారులచే ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు వెళ్లి కళాకారుల ఆటపాట, డప్పు సప్పులతో ఓటు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటల కరెంటే..

▸ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని



కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మూడు గంటల కరెంట్ మాత్రమే ఇస్తారు... బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే 24 గంటల నాణ్య మైన కరెంట్ వస్తుందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం లక్కేపూర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షే మమే లక్ష్యంగా ముందుకు సాగే ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తుంటే కాంగ్రె స్సోళ్లు మాత్రం మూడు గంటల కరెంటు ఇస్తామని ప్రకటిస్తున్నారని, 10హెచ్‌పీ మోటారు పెట్టుకుంటే గంటలో ఎకరం నీళ్లు పారుతాయని లెక్కలు వేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎరువుల కోసం చెప్పులు లైన్‌లో పెట్టడం, కరెంటు కోసం సబ్‌స్టేషన్‌ల వద్ద ధర్నాలు చేసిన సంఘటనలు మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ అవే పరిస్థితులు వస్తాయన్నారు. బీఆర్ఎస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన పదేండ్ల పాలన, పదేండ్ల ముందు కాంగ్రెస్ పాలనపై బేరీజు వేసుకో వాలని, తాను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పనితీరును గమనించాలని అన్నారు. ముఖ్యంగా ఇల్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు మంజూరీ చేయించి ప్రభుత్వం మూడు లక్షలతో పాటు తాను కొంత సాయం చేసి దగ్గరుండి ఇళ్లు నిర్మించి ఇస్తానని అన్నారు. గ్రామాల్లో గృహలక్ష్మి పథకం ద్వారా నిర్మించి ప్రతి ఇంటిలో తన సాయం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే మన బతుకులు ఆగం అవుతాయి

▸ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ తెలంగాణ ద్రోహి ▸ రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి


మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:

కాంగ్రెస్‌కు ఓటేస్తే మన బతుకులు ఆగం అవుతాయని, తెలంగాణకు సీఎం కేసీఆర్ పాలనే అవసరమని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం కావడంతో.. కార్మిక కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసిందని అన్నారు. ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 1వ బొగ్గుగనిపై ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి కార్మికులతో కలిసి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో సింగరేణి కార్మికులు ఎన్నో హక్కులను డిమాండ్లను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీతో సీఎం కేసీఆర్ వారసత్వపు హక్కును పునరుద్ధరించారని అన్నారు. ఉద్యమ సమయంలో ఏకతాటి పైకి వచ్చి ఎలాగైతే పోరాడేమో.. అదేవిధంగా 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కార్మిక లోకం ఒకే తాటి పైకి వచ్చి బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటెయ్యాలని ఆయన కోరారు. ఉద్యమ సమయంలో మక్కాన్ సింగ్ ఆంధ్ర పార్టీలకు మద్దతుగా నిలిచారని.. తెలంగాణ ద్రోహి అని చందర్ అన్నారు. గత 10 ఏళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని అన్నారు. పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రామగుండంను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, టీబీజీకేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, నాయకులు గంట దామోదర్ రావు, నూనె కొమురయ్య, జావిద్ పాషా, వద్దేపల్లి శంకర్, చెలుకలపల్లి శ్రీనివాస్, లావుడ్యా వెంకటేష్, దేవి వెంకటేశం, నర్సయ్య,మల్లయ్య, శంకర్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి


మాట్లాడుతున్న జవ్వాజి శ్రీనివాస్

నవతెలంగాణ-గోదావరిఖని:

రాష్ట్రంలో, రామగుండం నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి కోరుకంటి చందర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ రామగుండం నియోజక వర్గ బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గోదావరిఖని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ మాట్లాడారు. అభివృద్ధిలో తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయతో ఇంటింటికి, తాగు, సాగునీరు అందించి దేశంలోనే సాగులో ప్రథమ స్థానంలో ఉందన్నారు. సమావేశంలో లీగల్ సెల్ ఉపా ధ్యక్షుడు నడిపెల్లి కిషన్‌రావు, ఉపాధ్యక్షుడు దేశెట్టి అంజయ్య, వేల్పుల అరుణ్ కుమార్ తదితరులున్నారు.

చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ జేఏసీ ఫౌండర్ చైర్మెన్స్ మాందాల భాస్కర్, చెన్నమల్ల చైతన్య పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కార్యాల యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికార దాహం కోసం, ఆధిపత్యం కోసం నిరుద్యోగులను ఒక ఎరలాగా వాడుకుంటూ అధికార పార్టీపై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ, బీఆర్ఎస్ నాయకులుఅరుణ్ కుమార్, బీఆర్ ఎస్‌పార్టీ నియోజకవర్గ ముఖ్య అధికార ప్రతినిధి మాదాసి రాంమూర్తిలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

పెద్దపల్లి

బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

ఓటు ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు

▸ గోదావరిఖనిలో 2కె రన్



2కె రన్ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నియోజకవర్గ పరిధి గోదావరిఖనిలో ఉదయం 8 గంటలకు మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ చౌక్ వరకు 2రన్ నిర్వహించారు.నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఓటుపై అవగాహన కలిగిస్తూ నవంబర్ 30న ప్రతి ఒక్కరి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ పాల్గొని పలు డిగ్రీ, పీజీ, మెడికల్ కాలేజ్ విద్యార్థులతో పాటు 2కె రన్ చేశారు. అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్లు, విద్యార్థులు, ప్రజలు ప్రతి ఒక్కరూ నవంబర్ 30న తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ వేల అన్ని ఏర్పాట్లు చేశామని, అన్ని విభాగాలు ఎందుకు అధికారులు అప్రమత్తం ఉంటూ పర్యవేక్షిస్తూ సజావుగా పోలింగ్ జరిగేలా విధులు నిర్వహిస్తున్నారని, ఎలాంటి భయం లేకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్, ఏఆర్వో.కుమారస్వామి, మీడియా అండ్ కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారి రజిని, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రావూఫ్ ఖాన్, స్వీప్ రామగుండం నోడల్ అధికారి స్వరూపరాణి, పోలీస్ అధికారులు, డిప్యూటీ తహసీల్దార్‌లు, ఎంఈవోలు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ హిమబిందు, డాక్టర్ కల్పన అసిస్టెంట్ ప్రొఫెసర్, విద్యార్థులు, మెప్మా సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది,పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను నమ్మితే ఆగమవ్వడం ఖాయం

సంక్షేమం, అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

ముత్తారం వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ముత్తారం:
కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను నమ్మితే ఆగమవ్వడం ఖాయమని ముత్తారం వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు అన్నారు. మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు ముత్తారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్‌పాలనలో తెలంగాణ, మంథని ప్రాంతాలు అభివృద్ధి నోచుకోలేదని అన్నారు. ఒకసారి ఎమ్మెల్యేగా, మరోసారి జడ్పీచైర్మన్‌గా పుట్ట మధూకర్ మంథని ప్రాంతంలో అభివృద్ధి చేసి చూపించారని అన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను గెలిపించాలని, మంథని ప్రజలు ఈసారి పుట్ట మధూకర్‌కు అవకాశం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాగినేని జగదీశ్వర్ రావు, సమ్మయ్య, అలువోజు రవీందర్, సంపత్, బీఆర్ఎస్ నాయకులున్నారు.

నిన్న మధన్న మంచోడని..
ఇవాళ చెడ్డోడనడం అవివేకమే

▸ అభివృద్ధి చూడని కళ్లున్న కబోధులు కాంగ్రెస్ నాయకులు

▸ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-రామగిరి
నిన్నటి వరకు మధన్న మంచోడంటూ...ప్రజల కోసం పరితపించే నాయకుడని పొగిడిన ఇనగంటి భాస్కర్‌రావుకు పార్టీ మారగానే చెడ్డోడిగా కన్పిస్తున్నాడా అని కమాన్‌పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు.కమాన్ పూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇనగంటి భాస్కర్‌రావు కాంగ్రెస్ పార్టీలో చేరి పుట్ట మధన్న అభివృద్ధి చేయలేదంటూ మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. జెడ్పీ చైర్మన్‌గా కమాన్‌పూర్ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, కాంగ్రెస్ నాయకులు కూర్చుండి మాట్లాడిన బస్టాండ్ సమీపంలోని డబుల్ రోడ్డు పుట్ట మధు వేయించింది కాదా అని వారు అన్నారు. కమాన్‌పూర్ మండలంలో అనేక అభివృద్ధి పనులు చేసిన కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదని, కళ్లున్న కబోదులు కాంగ్రెస్ నాయకులు అన్నారు. పార్టీ మారితే ఎదుటివారిని దూషించడం భాస్కర్‌రావుకు అలవాటేనని ఆనాడు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్‌బాబుపై దుమ్మెత్తిపోసిన విషయాన్ని వాళ్లు గుర్తుచేశారు. మళ్లీ ఈనాడు ఆ పార్టీ, ఆ నాయకుడి పంచనే చేరి అక్కున చేర్చుకుని పదవి ఇచ్చి గౌరవించిన పుట్ట మధన్న ఏం అభివృద్ధి చేయలేదని మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఆదివరహస్వామి ఆలయ అభివృద్ధికి ఫారిన్ నుంచి ఫండ్ వస్తుందని, అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణల్లో వాస్తవం లేదని,ఆలయ ఆదాయ వ్యయాలకు సంబంధించిన రికార్డులు ఉంటాయని వివరించారు. అన్ని విధాలుగా ఆలయం అభివృద్ధి చెందుతుంటే కాంగ్రెస్ నాయకులకు కన్పించడం లేదా అని వారు విమర్శించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో కమాన్‌పూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనగంటి రామారావు, నీలం శ్రీనివాస్, గడప కృష్ణమూర్తి, సర్పంచులు బొల్లపల్లి శంకర్ గౌడ్, తాటికొండ శంకర్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ. ఇంతియాజ్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలు

రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ



రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు రామగుండం కమిషరేట్ పరిధిలో30తేది సాయంత్రం 5 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు వివరించారు. రామగుండం పోలీస్ కమిషనరరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతోపాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

దాసరి గెలుపుకోసం బైక్ ర్యాలీ

నవతెలంగాణ-జూలపల్లి
ఎమ్మెల్యే దాసరి గెలుపు కోసం జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీకి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పూరెల్ల గంగయ్య గౌడ్,యూత్ అధ్యక్షుడు తోగరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతుల నిమిత్తం రైల్వే గేట్ మూసివేత

నవతెలంగాణ ఓదెల:



ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో 29వ నెంబర్ క్రాస్ రైల్వే గేట్‌ను 29 నవంబర్ నుంచి 2 డిసెంబర్ వరకు మరమ్మతుల నిమిత్తం మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు అసౌకర్యాన్ని మన్నించి సహకరించగలరని కోరారు.

పచ్చగా ఉన్న రామగుండంలో మక్కాన్‌సింగ్ చిచ్చు పెట్టాలని చూస్తున్నాడు

▸ నోట్ల కట్టలతో ఓట్లు కొనాలని చూసే వాళ్లకు ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలి

▸ దిగజారుడు రాజకీయలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

▸ రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
పచ్చగా ఉన్న రామగుండంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిచ్చుపెట్టాలని చూస్తున్నాడని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. విశ్వంఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండుసార్లు ఓడిపోయానని సెంటిమెంట్ ప్లే చేస్తూ, నష్టపోయానని నాటకాలు ఆడుతూ, కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ అభ్యర్థి మోసం చేసే ప్రయత్నాన్ని ప్రజలంతా అప్రమత్తమై తిప్పి కొట్టాలన్నారు. నోట్లతో ఓట్లు కొనాలని చూసే నాయకుడికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ దిగజారుడు రాజకీయానికి తెర లేపాడని ఆరోపించారు. నిన్నటికి నిన్న నోట్ల కట్టలు, తనపై దుష్ప్రచారం కోసం ముద్రించిన కరపత్రాలు, ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ దాడుల్లో పట్టుబడడం చూసామన్నారు. అనేక అక్రమ దందాలు, అవినీతి పనులు చేసి కూడబెట్టిన కోట్లతో ఇక్కడి ప్రజలను కొనాలని చూస్తున్నాడని విమర్శించారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ రామగుండం ఎన్నికల ఇన్‌చార్జీ నారదాసు లక్ష్మణ్ రావు, రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, టీబీజీఎస్ అధ్యక్షుడు బి.వెంకట్రావ్, నాయకులు కౌశిక హరి, పిటి.స్వామి, కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను, తదితరులున్నారు.

అభివృద్ధికి పట్టం కడదాం

పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



మాట్లాడుతున్న పోతరాజు

నవతెలంగాణ-మంథని :
మంథని నియోజకవర్గం అభివృద్ధి పుట్ట మధూకర్ తోనే సాధ్యమని, బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సుంకరి పోతరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి మంథని నియోజకవర్గాన్ని ఒకే వర్గం పాలిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సుంకరి పోతరాజు, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే రైతుబంధును అపారు

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



నవతెలంగాణ-మంథని
అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతోనే రైతుబంధును అపివేయించారని బీఆర్ఎస్ పార్టీ,సీఎం కేసీఆర్‌కు రైతులు అండగా నిలుస్తున్నారని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి రైతుబంధును నిలిపివేయించారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనాడు పంటలు సాగు చేసే రైతుల అవసరాలకు ఉపయోగపడే రైతుబంధును ఆపివేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని, ఈ విషయాన్ని ప్రజలు, రైతులు గమనించాలన్నారు. ఎన్నికలకు ముందు ఒక పార్టీ, ఎన్నికల తర్వాత ఒక పార్టీ మారే విజయశాంతిని మంథనికి తీసుకవచ్చి ప్రచారం చేయిస్తున్నారని ఎద్దేవా చేశారు.మీ బిడ్డగా తనను ఆదరించి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలువాలని ఆయన కోరారు.

జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేయాలి

- మానేరు విద్యాసంస్థల చైర్మెన్ కడారి అనంత రెడ్డి
- జిల్లా స్థాయి జూడో పోటీలకు స్పందన



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జిల్లా జూడో క్రీడకు పెట్టింది పేరు అని, రాష్ట్రస్థాయిలో జరిగే జూడో పోటీల్లో సత్తా చాటి పతాకాల పంట పండించి తెలంగాణలో జిల్లా కీర్తి పతాకాన్ని ఎగుర వేయాలని మానేరు విద్యాసంస్థల చైర్మెన్ కడారి అనంత రెడ్డి అన్నారు. జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల జూడో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మస్థైర్యానికి, ఆత్మ రక్షణకు జూడో క్రీడ ఎంతగానో దోహదపడుతుందన్నారు. రాష్ట్ర జూడో పోటీలను గతంలో మానేరు విద్యాసంస్థలలో పలుమార్లు నిర్వహించినట్లు చెప్పారు. జూడో సంఘం రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ..జూడో క్రీడకు పెట్టింది పేరు కరీంనగర్ అని అన్నారు. గతంలో ఎన్నోమార్లు జాతీయ, రాష్ట్ర జూడో పోటీలను అట్టహాసంగా నిర్వహించామన్నారు. జిల్లా పోటీల్లో రాణించిన క్రీడాకారులను డిసెంబర్ 5, 6వ తేదీల్లో పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ జోన్ కార్యదర్శి అంతరి శంకరయ్య, పెద్దపల్లి జిల్లా జూడో సంఘం కార్యదర్శి సిలివేరి మహేందర్, మాజీ భారత జట్టు కో కో క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్, జిల్లా జూడో సంఘం బాధ్యులు ఎల్వీ రమణ, గోలి సుధాకర్, ఎం.శ్రీధర్, ప్రాంతీయ క్రీడా పాఠశాల జూడో కోచ్ సాయిరాం యాదవ్, పీడీ, పీఈటీలు క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ని కలిసిన టీఎన్జీవోల సంఘం నాయకులు



నవతెలంగాణ - కరీంనగర్

స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతిని టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఎలక్షన్ విధులకు సంబంధించి, పోస్టల్ బ్యాలెట్ గురించి కలిసారు. ఎలక్షన్ విధులు నిర్వహించిన అధికారులకు డిసెంబర్ 01, శుక్రవారం స్పెషల్ క్యాజువల్ల్ లీవ్ శాంక్షన్ చేయుట గురించి, ఎలక్షన్ విధులు నిర్వహిస్తున్న అధికారులకు, వారు విధులు నిర్వహించే పోలింగ్ స్టేషన్‌లో తగు వసతులు (మంచినీళ్ళు, ఆహారం) కల్పించాలని కోరారు. మహిళ ఉద్యోగులకు ప్రత్యేకమైన వసతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందించి స్పెషల్ క్యాజువల్‌కు సంబంధించిన ఆర్డర్‌ను ఇచ్చారు. పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన వసతుల గురించి తగు చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహా స్వామి, అసోసియేట్ అధ్యక్షులు రాగి శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళా జేఏసీ చైర్మెన్ ఈరుమళ్ల శారద, నాయకులు సబిత, సునీత, రాజేశ్వర రావు, కోండయ్య, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ల భద్రత ఏర్పాట్ల పరిశీలన

- కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 144సెక్షన్ అమలు
- మద్యం దుకాణాల మూసివేత
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి

నవతెలంగాణ-కరీంనగర్ క్రైం

కరీంనగర్‌లోని స్థానిక గవర్నమెంట్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల కోసం ఏర్పాటుచేసిన కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్ ల యొక్క భద్రతపరమైన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి స్వయంగా పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలైన ఈవీఎంల భద్రతకై నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాలుల వద్ద పూర్తి స్థాయిలో అవసరమైన పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామని తెలిపారు. వీటి భద్రతకై కేంద్ర సాయుధ బలగాలని కేటాయించామన్నారు. విధుల్లో ఉన్న అధికారులకు తగు సూచనలు చేసారు. ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి స్థాయిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, కౌంటింగ్ ముగిసే వరకు ఎలాంటి భద్రతాపరమైన సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ నరేందర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రామచందర్ రావు, కేంద్ర సాయుద బలగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం దుకాణాల మూసివేత

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికలు ఈనెల 30, గురువారం జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్టు కరీంనరగ్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మెహంతి తెలిపారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా తాడి దుకాణాలు, వైన్ దుకాణాలు, లిక్కర్ దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, హెూటళ్లలో మద్యం సరఫరా, క్లబ్బులు, స్టార్ హోటల్‌లో మద్యం సరఫరా, మద్యాన్ని అమ్ము లేదా అందించే ఇతర దుకాణాలలో, ఈనెల 28, సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు నిషేధించినట్టు పేర్కొన్నారు. తిరిగి ఆదివారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ముగిసేంత వరకు, ఒకవేళ ఏదైనా రీపోల్ జరుపుటకు నిర్ణయించినట్లయితే ఆరోజు కూడా కరీంనగర్ కమిషనరేట్ పరిధి వ్యాప్తంగా మద్యాన్ని అమ్మకం, సరఫరా నిలిపి వేస్తున్నట్టు పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 144సెక్షన్ అమలు

ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలగకుండా సజావుగా సాగేలా తీసుకునే ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ ఆఫ్ సీఆర్పీసీ అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ఈనెల 28, మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 1, శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఐదుగురికి మించి గుమికూడరాదని తెలిపారు. ఏదైనా చట్టపరిధిలోని కారణం చేత సమావేశ పడవలసిన అవసరం ఏర్పడితే సంబంధిత అధికారి ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు.

కల్లు దుకాణాల మూసివేత



నవతెలంగాణ - కరీంనగర్ క్రైం

తెలంగాణ అసెంబ్లీ జనరల్ ఎలక్షన్స్ సందర్భంగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు కరీంనగర్ అర్బన్ స్టేషన్ ఫరిదిలోని 21 రిటైల్ షాప్స్, 22 బార్లు, ఒక క్లబ్, ఒక మిలిటరీ కాంటీన్, మూడు కల్లు దుకాణాలను ముసివేసి సీల్ చేయడం జరిగిందని కరీంనగర్ అర్బన్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.తాతాజీ తెలిపారు. ఇవి ఈనెల 30, సాయంత్రం పోలింగ్ ముగిసిన తర్వాత ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి మద్యం సరఫరా జరగకుండా నిఘా, పెట్రోలింగ్ టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా మద్యం అక్రమంగా నిల్వ చేసినట్లు గానీ, అమ్ముతున్నట్లు గానీ తెలిస్తే 8712658808 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ - రామడుగు

ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 6న కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో నిర్వహించిన అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలలో అల్ఫోర్స్ విద్యార్థులు బి.నిక్షిప్త,జి.రాజ్ కుమార్ లు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 10, 11, 12వ తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విద్యార్థులను మంగళవారం అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ - కొనరావుపేట

పిల్లలు కలగడం లేదని మానసిక వేదనకు గురై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బెదిరే దేవయ్య(45) గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ భార్య బీరవ్వతో కలసి జీవిస్తున్నారు. పెళ్ళై ఏళ్ల గడుస్తున్నా, లక్షలు ఖర్చు చేసి ఆస్పత్రుల చుట్టూ తిరిగినా పిల్లలు కలగడం లేదని మానసిక వేదనకు గురై తాగుడుకు బానిసయ్యాడు. ఈ క్రమంలో దేవయ్య మనోవేదనకు గురై జీవితంపై విరక్తి తో మంగళవారం ఉదయం గ్రామ శివారులోని బుచ్చిదొర మామిడితోట వాగు ఒడ్డుకు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అటుగా వెళ్లిన రైతులు చూసి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా మతదేహం వద్ద భార్య బీరవ్వ రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. విషయం తెలుసుకున్న ఎస్సై ఆంజనేయులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పటల్‌కు తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ మల్యాల దేవయ్య కోరారు.

ఎన్నికల నిబంధనలను అతిక్రమించరాదు

నవతెలంగాణ - హుజురాబాద్ : ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం రూపొందించిన నియమ నిబంధనలు అతిక్రమించరాదని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులుపత్తి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దిగజారుడు రాజకీయాలు సరికావని గత ఉప ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నేటి ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డిలు సాదుకుంటారా సంపుకుంటారా అని అనడం సరికాదన్నారు. ప్రజలను మోసం చేసి గెలవడం సరైంది కాదని ప్రజల మద్దతు పొంది ఎన్నికల్లో గెలవాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, వీణవంక మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలను తూచా తప్పక పాటించాలి

నవతెలంగాణ - గంభీరావుపేట : ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలు ఉండటంతో ప్రతి ఒక్కరూ విధిగా పోలీస్ నియమ నిబంధనలు తూచా తప్పక పాటించాలని గంభీరావుపేట ఎస్ఐ మహేష్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం నుండి 144 సెక్షన్ అమలు నేపథ్యంలో పోలీస్ శాఖ పలు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 నుండి సైలెన్స్ పీరియడ్ తో పాటు, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎట్టి పరిస్థితిలో ప్రచారం నిర్వహించకూడదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎన్నికల కోడ్ అనుసరించి చర్యలు చేపడతామని హెచ్చరించారు.



అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిసా

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి నియోజకవర్గంలో ప్రజలారా, ఒక్కసారి ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏమిటో, చేసి చూపిస్తానని చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన రోడ్ షోలో మేడిపల్లి సత్యం మాట్లాడారు. కెసిఆర్ కుటుంబ పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే పథకాలు అమలు చేస్తామన్నారు. నవంబర్ 30న చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డిచ, నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి

కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం హుజరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు తన మద్దతుదారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఇంటింటికి వెళ్లి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో ప్రజల అవసరాలు తీరలేదని కేవలం ఎమ్మెల్యేలు మంత్రులు వారి వారి ప్రయోజనాలే కాపాడుకున్నారన్నారు. బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని అందుకే వారంతా కాంగ్రెస్ వైపు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజల ఆశలను తీర్చడం కోసం కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీలను తీసుకొని వచ్చిందన్నారు. 6గ్యారంటీలతో రాష్ట్రంలోని ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన్నారు. బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డిలను ప్రజలు ఓడించాలని ఆయన కోరారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, పుష్పలత ,కాజీపేట శ్రీనివాస్ కాళీద్ హుస్సేన్, సంద మల్ల బాబు, ఎర్ర కుమార్, కొలిపాక శంకర్, కల్లూరి కిరణ్ ,అప్సర్ ,ఉప్పు శ్రీనివాస్ దశరథం ,శ్రీనివాస్ ,జమదగ్ని బండ నవీన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ - హుజరాబాద్ రూరల్ : మండలంలోని చెల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం, నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు కార్యకర్తలు గడపగడపకు ప్రచారం చేశారు.

కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల నటనను చూసి మోసపోవద్దు

చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకే రవిశంకర్

నవతెలంగాణ - చొప్పదండి



ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల నటనను చూసి ప్రజలు మోసపోవద్దని చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకే రవిశంకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చొప్పదండిలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేయాలని గడప గడపకు తిరుగుతూ ఈవీఎంతో అభ్యర్థించారు. పట్టణంలోని వర్తక వ్యాపారులతో సమావేశాన్ని నిర్వహించారు. నవంబర్ 30న చొప్పదండి పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏబీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

9ఏండ్లలో కేసీఆర్ చేసిందేమీ లేదు..

- తెలంగాణలో అధికారం కాంగ్రెస్‌దే
- మాజీ కేంద్ర మంత్రి జై రామ్ రమేష్



మాట్లాడుతున్న మాజీ కేంద్ర మంత్రి జై రామ్ రమేష్

నవతెలంగాణ - కరీంనగర్ : తొమ్మిదేండ్లపాటు కేసీఆర్ పాలనలో మహిళలు, మైనారిటీ, రైతులకు చేసిందేమీ లేదని మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత జై రామ్ రమేష్ అన్నారు. కరీంనగర్‌లోని స్థానిక డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ప్రజల సమస్యలను గాలికి వదిలేశాడన్నారు. అభివృద్ధి అవుటర్ రింగ్ రోడ్డు దాటలేది, కరీంనగర్‌ను లండన్ చేస్తనని అన్న కేసీఆర్ మాట మర్చిపోయాడు అన్నారు. దేశంలో నిరుద్యోగులున్న రాష్ట్రాల్లో తెలంగాణ నెంబర్ వన్‌లో ఉందన్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం కానరాకుండా ఉందని, కుటుంబ పాలనపై ప్రజల్లో విశ్వాసం లేదన్నారు. తండ్రి, కొడుకు, కూతురు, అల్లుడు కేవలం ఈ నాలుగు కుటుంబ సభ్యుల మధ్య పాలన కొనసాగుతుందన్నారు. అభివృద్ధి ఎక్కడ లేదన్నారు. అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలో జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారం రావడంతోనే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారరు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే అన్నారు. రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ అడ్డుకున్నాడని బీజేపీ, బీఆర్ఎస్ కొత్త డ్రామా ఆడుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షలు మాఫీ చేస్తామన్నారు. 2లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమైందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తోందన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ నుంచి పా రదోలాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ గెలుపు నల్లేరు మీద నడకే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, పీసీసీ అధికార ప్రతినిధి అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యాన్ని బీఆర్ఎస్ నిర్వీర్యం చేసింది

టీపీసీసీ అధికార ప్రతినిధి దాసరి భూమయ్య



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అధికార ప్రతినిధి దాసరి భూమయ్య

నవతెలంగాణ - హుజురాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో విద్య వైద్య రంగాలను పట్టించుకోక నిర్వీర్యం చేసిందని పీసీసీ అధికార ప్రతినిధి దాసరి భూమయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని సంపదను అంతా దోచుకుందని అన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నికల్లో ఓడించాలని. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసిందని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వ పాఠశాలలను మూసివేసిందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టు లే నేటికీ ఉన్నాయని ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు 38 వేల కోట్లతో కాంగ్రెస్ ప్రారంభిస్తే కమిషన్లు దండుకోవడానికి కేసీఆర్ సర్కార్ కాళేశ్వరం రీ డిజైనింగ్ చేసిందన్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు. తిప్పారపు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి



నవతెలంగాణ-కరీంనగర్ : అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియను ముగించుకొన్న అనంతరం చేపట్టనున్న కౌంటింగ్‌లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత ప్రధానమని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ..మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల ప్రక్రియలో కళ్లు, చెవుల లాంటి వారని, ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ మన సొంత పనిని ఎంత విధేయతతో చేస్తామో అదే విధంగా ఎన్నికల విధులను కూడా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం ఆంజనేయులు, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.సదానందం, ఇతర అధికారులు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ వాహనం తనిఖీ

నవతెలంగాణ - గంభీరావుపేట :

అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో భాగంగా గంభీరావుపేట మండల పరిధిలోని పెద్దమ్మ చెక్ పోస్ట్ వద్ద మంత్రి కేటీఆర్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. మంగళవారం హైదరాబాదు నుండి సిరిసిల్లకు వస్తున్న మార్గమధ్యమంలోని కేటీఆర్ వాహనాన్ని ఎన్నికల నిబంధనలను అమరుపరచడంలో భాగంగా పోలీసులు ఆయన వాహనాన్ని తనిఖీలు చేశారు. వాహనంలో డబ్బు, మద్యం వంటివి ఏవైనా ఉన్నాయోమోనని పరిశీలించారు.

ఇస్రో శాస్త్రవేత్త చేత నాసా కిట్ల పంపిణీ



కిట్లతో విద్యార్థులు

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్‌లోని స్థానిక బోయవాడలో గల శ్రీచైతన్య పాఠశాలలో ఇస్రో సైంటిస్ట్ ఎం.వంశీధర్ రెడ్డి చేత అర్హులైన నాసా విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ జరిగిందని ప్రిన్సిపల్ పద్మజ తెలిపారు. ఈ సందర్భంగా డీన్ సునీల్ కాంత్ మాట్లాడుతూ..శ్రీచైతన్య విద్యార్థులకు అకాడమిక్స్‌తో పాటు పాఠశాల స్థాయి నుంచే స్పేస్ (అంతరిక్షానికి) సంబంధించిన ప్రాజెక్టులో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎం.రాజు, కో ఆర్డినేటర్ ప్రవీణ్, సీ బ్యాచ్ ఇన్‌చార్జి మహేష్, నాసా ఇన్‌చార్జి రమేష్, ఏవో మనోహర్ రెడ్డి, పీఈటీ శ్రీకాంత్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.